



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 120 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం గురువారం 12 మార్చి 2026 వెల : 1/-రూ ॥
VOLUME :1 ISSUE : 120 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 12 MARCH 2026 PRICE : 1/- RS
Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



పార్టీ ఫిరాయింపుల వ్యవహారం...

## కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

- కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లను వేసిన స్పీకర్
- పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్
- తాజా తీర్పుతో మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్

మిగతా 2లో

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది

- ఇరాన్‌లో లక్ష్యాలను ఛేదించామన్న ట్రంప్
- ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని వ్యాఖ్య
- యాక్సియోస్ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ఆగుతుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని ఆయన వెల్లడించారు. ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని అన్నారు. ఇరాన్‌తో

మిగతా 2లో

## లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తిరస్కరణ
- మూజువాణి ఓటుతో వీగిపోయిన ప్రతిపక్షాల తీర్మానం
- చర్చలో రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- చైర్‌లో కూర్చోకుండా కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఓం బిర్లా
- స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న విపక్షాల వ్యూహం విఫలం

మిగతా 2లో



# పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు.గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం

మిగతా 2లో

## చంద్రబాబు ఉప ప్రధానా?.. జగన్ రియాక్షన్ వైరల్!

చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటూ ప్రచారం
ఉప ప్రధాని అవుతారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు
ఈ వార్తలపై తనదైన శైలిలో స్పందించిన వైఎస్ జగన్
రాష్ట్ర ప్రజలే భరించలేకపోతున్నారు.. దేశం ఏం భరిస్తుంది? అంటూ ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:టీడీపీ అధినేత, సీఎం చంద్రబా బు జాతీ య రాజకీయాల్లోకి వెళ్లి ఉప ప్రధాని అవుతారంటూ జరుగుతున్న ప్రచారంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రజలే చంద్రబాబును భరించలేకపోతు న్నారని, ఇక దేశ ప్రజలు ఎలా భరిస్తారని ఆయన ఎద్దేవా చేశారు ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి.. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారని, ఉప ప్రధాని అవుతారని ప్రచారం జరుగుతోంది కదా అని జగన్‌ను ప్రశ్నించారు. దీనికి జగన్ బదులిస్తూ, “చంద్రబాబు ఉప ప్రధానా? ఎవరు చెప్పినారు సామీ.. గొప్ప సంగతే ఇది. చంద్రబాబును ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలే బరాయించలేకున్నారు.. ఉప ప్రధానిగా దేశ ప్రజలు ఏం బరాయిస్తారు” అంటూ సెటైర్లు వేశారు. ఇటీవల

మిగతా 2లో

## జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

- జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందన్న అప్పలనాయుడు
- వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని మండిపాటు
- జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేసిందంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘాటుగా స్పందిం చారు. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ఇప్పుడు ఆయన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. “జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. చివరకు మున్సిపల్ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను

మిగతా 2లో

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన

- రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మందికి చేకూరనున్న లబ్ది
- ముందు విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం..
- కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

మిగతా 2లో




## వివేకా హత్య కేసు.. ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. సునీత పిటిషన్ కొట్టివేత

- వివేకా హత్య కేసు దర్యాప్తు ముగిసిందని సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ
- నాలుగు వారాల్లోగా విచారణను ముగించాలని ట్రయల్ కోర్టుకు సుప్రీం ఆదేశం
- నిందితుల బెయిల్ రద్దు చేయాలన్న సునీత, సీబీఐ పిటిషన్లు డిస్మిస్


మిగతా 2లో



## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది నరేంద్రమోదీ ఆగ్రహం

- ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం
- గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి
- లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ
- గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ

మిగతా 2లో





## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం...

### కేంద్రం కీలక ప్రకటన





మిగతా 2లో

- వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదన్న కేంద్రం
- ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం
- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది.

## ఎడిటర్ వ్యూ

# వ్యర్థంగా మారిన ధూమపాన ప్రకటనలు

సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలింది. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. కో విడ్ మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరి తిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయితే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

# పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

- మొదటి పేజీ తరువాయి

లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం... కేంద్రం కీలక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సుమారు 13 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం, తీవ్ర గందరగోళం మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. అవిశ్వాసంపై హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర నినాదాలతో సభను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. నిన్న చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఇది వ్యక్తిగతంగా బిర్లాను లక్ష్యం చేసుకోవడానికి కాదని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడటానికే అని పేర్కొన్నారు. దీనికి బదులిచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, స్పీకర్ పనితీరును గట్టిగా సమర్థించారు.అయితే, చర్చకు సమాధానమిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టారు. స్పీకర్ స్థానం అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు చైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు చైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అమిత్ షా లక్ష్యంగా చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారని, బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని ప్రశ్నించారు. "సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు. మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లాడతారా?" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మొత్తం మీద స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న ప్రతిపక్షాల వ్యూహం ఫలించలేదు. పైగా ప్రభుత్వ ఎదురుదాడితో ప్రతిపక్షాలే ఆత్మరక్షణలో పడినట్లు కనిపించింది. ఈ పరిణామం విపక్షాలకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.

# ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

# పార్టీ ఫిరాయింపుల వ్యవహారం... కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ తెరదించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేస్తూ, వీరికి క్లీన్ చిట్ ఇచ్చారు. వీరిద్దరూ అధికారికంగా పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని, ఈ కారణంగా వారిపై అనర్హత వేటు వేయలేమని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు. ఈ అంశంపై రేపు (గురువారం) సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కోర్టు విచారణకు ముందు రోజు ఈ వ్యవహారంపై స్పీకర్ తన విచారణను ముగించి, తీర్పులను వెలువరించారు. దానం, కడియంలతో పాటు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం గమనార్హం. ఫిర్యాదుదారులు సమర్పించిన ఆధారాలు వారిని అనర్హులుగా ప్రకటించడానికి సరిపోవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అయితే, స్పీకర్ నిర్ణయంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## వివేకా హత్య కేసు.. ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. సునీత పిటిషన్ కొట్టివేత

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తు ప్రక్రియ ముగిసిందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ధర్మాసనం ఈ కేసుపై స్పందిస్తూ, విచారణను వేగవంతం చేయాలని ట్రయల్ కోర్టుకు స్పష్టమైన గడువు విధించింది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాది కీలక ప్రకటన చేశారు. ఈ కేసులో ఇప్పటికే మూడవ సప్లిమెంటరీ (అదనపు) ఛార్జిషీట్‌ను దాఖలు చేశామని, దీంతో తమ వైపు నుంచి దర్యాప్తు ప్రక్రియ పూర్తయిందని న్యాయస్థానానికి వివరించారు. దర్యాప్తు ముగిసిన నేపథ్యంలో, నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరుతూ గతంలో సీబీఐ, వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ అవసరం లేదని భావించిన ధర్మాసనం, వాటిని డిస్మిస్ చేసింది.

అయితే, తాము లేవనెత్తిన కొన్ని కీలక అంశాలపై సీబీఐ సరైన దర్యాప్తు చేయలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం... కేసులోని అంశాలు లేదా ఆధారాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. సెక్షన్ 207 కింద ట్రయల్ కోర్టులో దాఖలైన అన్ని పిటిషన్లను పరిశీలించి, విచారణను పూర్తి చేయాలని ఆదేశించింది.

ఈ కేసులో జాప్యాన్ని నివారించేందుకు సుప్రీంకోర్టు ఒక కీలక కాలపరిమితిని విధించింది. ట్రయల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లోగా విచారణ ముగించి, తగిన తీర్పు వెలువరించాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ ఒక నెల గడువుతో, వివేకా హత్య కేసులో రాబోయే 30 రోజులు అత్యంత కీలకం కానున్నాయి. ప్రధాన నిందితులు, కుట్రదారుల విషయంలో ట్రయల్ కోర్టు ఎటువంటి నిర్ణయం తీసుకోబోతుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది.

# ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు..

ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# చంద్రబాబు ఉప ప్రధానా?.. జగన్ రియాక్షన్ వైరల్!

- మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియాలో చంద్రబాబు జాతీయ రాజకీయ ప్రవేశంపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవిని వదులుకుని రాజ్యసభకు వెళ్లవచ్చనే వార్తల నేపథ్యంలో చంద్రబాబు కూడా అదే తరహాలో ఏపీ సీఎం పదవిని వదిలి కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే ఆయన ఉప ప్రధాని అవుతారనే ప్రచారం కూడా జోరందుకుంది. ఈ ప్రచారంపై జగన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

- మొదటి పేజీ తరువాయి

ఛిన్నాభిన్నం చేశారు" అని కలిశెట్టి ఆరోపించారు. జగన్ చిట్టా మొత్తం కేంద్రం వద్ద ఉందని, ఆయన ఢిల్లీకి లేఖలు రాసినా ప్రయోజనం ఉండదని అన్నారు.ఐదేళ్ల పాలనలో నకిలీ మద్యం విక్రయాల ద్వారా జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని కలిశెట్టి విమర్శించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ ఇప్పుడు సంస్కరణల గురించి మాట్లాడుతున్నారని, ఆయన ప్రెస్ మీట్లు పెట్టుకోవచ్చు కానీ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.డిప్యూటీ సీఎం చెప్పినట్టు పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా భవిష్యత్తు తరాల సంపద కోసం చంద్రబాబు పాలన అవసరమని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని కలిశెట్టి పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు ఇస్తోందని.. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిపై అనవసర ఆరోపణలు చేయడం జగన్ మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది

- మొదటి పేజీ తరువాయి

త్వరలో యుద్ధం ముగుస్తుందని వ్యాఖ్యానించారు. యాక్సియోస్‌తో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, నేను ఎప్పుడు యుద్ధం ముగియాలనుకుంటే అప్పుడే ముగుస్తుందని అన్నారు. తమ ఆపరేషన్‌లో ఇరాన్ లక్ష్యాలను అన్నింటిని ఛేదించామని అన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అంతకుముందు రోజు చేసిన వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయి. అవసరమైనంత వరకు, తమ లక్ష్యాలను సాధించే వరకు యుద్ధం కొనసాగుతుందని కాట్జ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇంత సమయంలో ముగించాలనే కాలపరిమితి ఏదీలేదని తెలిపారు.

# వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మరోసారి చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకున్నారు. చర్చి ట్రస్ట్ పునరుద్ధరణ పేరుతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేశారనే ఆరోపణలపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు చెందిన సీబీఎన్సీ (CBNC) చర్చి ట్రస్ట్ సభ్యులు, దాని రెన్యువల్ కోసం 2021లో అప్పటి ఎంపీ నందిగం సురేశ్‌ను ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి సురేశ్ రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని, ఆ మేరకు ఉద్దండరాయునిపాలెంలోని ఆయన నివాసంలో నగదు అందజేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా పని పూర్తి కాకపోవడంతో పాటు, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆయన తమను బెదిరింపులకు గురిచేశారని ట్రస్ట్ సభ్యుడు ఆరోపించారు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన సూర్యారావుపేట పోలీసులు, మాజీ ఎంపీపై సెక్షన్ 318(4) (చీటింగ్), 351(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే అమరావతి భూముల వ్యవహారం, గతంలో జరిగిన దాడుల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని, జైలు నుంచి విడుదలైన నందిగం సురేశ్‌కు, ఈ తాజా చీటింగ్ కేసు రూపంలో కొత్త తలనొప్పి మొదలైంది.

# కల్తీ పాల ఘటన లో మరొక చిన్నారి మృతి

**ఈ ఘటనలో 13 కి చేరిన మృతులు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 11:**నగరంలో జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రెండు సంవత్సరాల 9 నెలలు (2.9 ) ఉన్న జి.జయకీర్త్ రాజ్ అనే బాబు మరణించినట్లు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు తెలియజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ప్రస్తుతం మొత్తం 9 మంది రోగులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ఘటంలో ఇంతవరకు 13 మృతి చెందారు. ఆసుపత్రుల వారీగా వివరాలు ప్రకారం కిమ్స్ హాస్పటల్లో -- 3 మంది, డెల్టా హాస్పిటల్ లో -- 3 మంది, రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్ -- 2 మంది, రవి చైతన్య హాస్పిటల్ -- 1 వ్యక్తి చికిత్స పొందుతున్నారన్నారు. రోగులకు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో సముచిత వైద్య చికిత్స అందించ బడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు తెలిపారు.





## బిజెపి జనతా వారధి చొరవతో తాగునీటి అవస్థలపై అధికారుల స్పందన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 11 :**రాజమండ్రి రూరల్ ప్రాంతంలో కొంతమూరు పంచాయతీ పరిధిలోని త్రాగునీటి సమస్యపై బిజెపి జనతా వారధి కార్యక్రమం లో ప్రజల ఇబ్బందులను సోమవారం పీజిఆర్ఎస్ లో అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై స్పందించిన జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేసారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్న అధికారులు అవస్థలు తమ దృష్టికి వచ్చాయని తెలియజేశారు. పంచాయతీ ఇన్చార్జి అధికారిగా రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ తో సంప్రదించి తగు చర్యలు చేపడతామని, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తామని స్థానికులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు విశాకోటి దుర్గారావు,చిట్టెమ్మ,గణేష్, భువనేశ్వరి, జనతా వారధి కో కన్వీనర్ యానాపు ఏసు అధికారులతో కలిసి పర్యటించారు.

## 6 వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

- స్వర్ణాంధ్ర విజన్ పది సూత్రాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి
- ఉగాది రోజున 2.50 లక్షల లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు
- విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ అమలు
- త్వరలో "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" ఏర్పాటు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 11:**అమరావతి రాజధాని లోని వెలగపూడి సచివాలయంలో నిర్వహిస్తున్న 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో తొలి రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రత్యక్ష ప్రసారంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇతర జిల్లా అధికారులు వీక్షించారు.

ఈ సమావేశం తొలి రోజు స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, అమలకు రూపొందించిన పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర , రాష్ట్ర జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో అమలవుతున్న పథకాలపై సమీక్ష జరిగింది. పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్ సేవలు, సుపరిపాలనలో సాంకేతికత వినియోగం, పెట్టుబడులు, వైద్యారోగ్య రంగం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలపై చర్చించారు.ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ దిశగా సదస్సులో యాక్షన్ ప్లాన్ ప్రకటించారు.ప్రతీ మూడు నెలలకోసారి పాలనా అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో రూపొందించిన పది సూత్రాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే మంచి పరిపాలన అందించవచ్చునన్నారు.

మార్చి 13న అన్నదాత సుఖీభవ పథకాన్ని మూడో విడతగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేంద్రం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల ఖాతాల్లో మిగతా మొత్తాన్ని జమ చేస్తుందని తెలిపారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాల ప్రతినిధులతో కలిసి "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ఖరీఫ్ సాగు కోసం మే 15న సాగునీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉగాది రోజున 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. "ఇంద్రధనస్సు" పథకం దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నా మన్నారు. విద్యుత్ రంగంలో గతంలో ట్రూ అప్ భారాన్ని తగ్గిస్తూ ట్రూ డౌన్ అమలు చేశామని, రూ.4600 కోట్ల భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. ఈ ఏడాది విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు 39 పైసల మేర తగ్గించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కుసుమ్ పథకం కింద 3 లక్షల పంప్ సెట్లు అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సబ్ స్టేషన్ యూనిట్ ఆధారంగా మైక్రో గ్రిడ్ వ్యవస్థను ఏర్పాటు చేసి "ప్రోజ్యూమర్" కాన్సెప్ట్‌ను అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ రంగానికి ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి సంస్థ అవసరమని భావించి "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

# ఆనంద్ ఏజెన్సీ హోటల్ సీజ్




**రోడ్డున పడ్డ 33 మంది కార్మికులు**

**రాజమహేంద్రవరం పెన పవర్, మార్చి 11:**నగరంలో మొట్టమొదటి 3 స్టార్ హోటల్ గా ప్రఖ్యాతి గాంచిన కష్టాల సుడి గుండంలో చిక్కుకుంది. దీంతో యాజమాన్యం, కార్మికుల కూడా తీవ్రం గా నష్టపోతున్నారు. ఆర్థిక సంస్థల, బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయలు పెట్టుబడులు నిమిత్తం యాజమాన్యం రుణాలు తీసుకోవడం జరిగింది. అసలు వడ్డీలు నిమిత్తం కోట్ల రూపాయలు పేరుకు పోయాయి. దాంతో ఆర్థిక సంస్థల నుంచి ఒత్తుడు లు వచ్చాయి. అదే సమయంలో వందలాది మంది కార్మికులకు, ఉద్యోగులకు జీతభత్యాల బకాయిలు పేరుకుపోయాయి. కార్మికులకు 36 నెలల పిఎఫ్ సొమ్ములు యజమాన్యం బకాయి పడింది. ఈ క్రమంలో సంస్థకు పెట్టుబడులకు రుణాలు ఇచ్చిన బ్యాంకులు రుణాల వసుళ్ళకు మధ్యవర్తిగా ఆర్సిల్ అనే సంస్థకు అప్ప చెప్పడం జరిగింది. సంస్థకు వ్యాపారపరంగా నష్టాలు రావడంతో చేతులెత్తేయడం జరిగింది. ఈ క్రమంలో కొంతమంది కార్మికులకు కూడా తొలగించి వేశారు. ఉన్న కొద్దిమందితో హోటలు నిర్వహణకు సిద్ధమైనప్పటికీ నగరంలో ఈ రంగంలో పోటీ ఎక్కువగా ఉండడంతో
హోటల్ కున్నటు భారీ స్థాయి బకాయిలు చెల్లించలేని స్థితికి యాజమాన్యం చేరింది. ఆర్థిక సంస్థలకు యాజమాన్యం బకాయిలు ఎలా ఉన్నప్పటికీ, కార్మికులకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిల చెల్లింపులపై కార్మిక శాఖ స్థానిక, ఉన్నత అధికారులకు కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు ఫిర్యాదులు చేయడం జరిగింది. చాలా సార్లు ఇరువర్గాల మధ్య చర్చలు జరిగినప్పటికీ సఫలం కాలేదు. ఒక దశలో బకాయిల వసూళ్లకు నియమించిన ఆర్సిల్ కంపెనీ పోలీసుల సహకారంతో న్యాయస్థానం ఆదేశాలు ప్రకారం హోటల్ ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ కార్మికుల, ఉద్యోగుల ఉద్యమంతో కంపెనీ తాత్కాలికంగా వెనకడుగు వేసింది. అదే సమయంలో చెల్లింపులకు కొంత సమయం గడువు ఇవ్వాలని యాజమాన్యం కోరడంతో ఆర్సెల్ కంపెనీ కూడా సానుకూలంగా స్పందించింది. ఆ కంపెనీ కు ఇచ్చిన గడువు కూడా తీరిపోవడంతో ఎట్టకేలకు గత్యంతరం లేని పరిస్థితుల్లో హోటల్ ను స్వాధీనం చేసుకోవడం చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో హోటల్లో ప్రస్తుతం పని చేస్తున్న 36 మంది కార్మికులు రోడ్డున పడ్డారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలి. సాలి వేణు.




**గోపాలపురం,పెన్ పవర్, ఫిబ్రవరి 11.**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎస్సీలంతా ఐక్యంగా పాటుపడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు పిలుపునిచ్చారు. పార్టీఎస్సీ నాయకుల సమావేశం కాకినాడలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తానేటి వనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా సాలి వేణు మాట్లాడుతూ ఎస్సీల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన వ్యక్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఆయన నేతృత్వంలో ఎస్సీలంతా ఒక మాటపై ఉండి పార్టీ పటిష్టతకు అహర్నిశలు శ్రమించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎస్సీలంతా తమ పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రమించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనక బాబు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఉదయం జరగనున్నాయని గోపాలపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.
దేవరపల్లి మండలం ఎర్నగూడెం లోని పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు గురువారం ఉదయం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తానేటి వనిత హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని శ్రీరామ మూర్తి కోరారు.


# రెండో రోజున కొనసాగిన ఏసీబీ సోదాలు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

**క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లిన ఏసీబీ బృందం**

**సిటీ ప్లానింగ్ లో రెండు రోజుల తనిఖీల్లో భారీగా గుర్తించిన అవకతవకలు**





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 11**స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ లో సిటీ ప్లానింగ్ విభాగంలో రెండోరోజు బుధవారం కూడా ఏసీబీ సోదాలు జరిగాయి. తొలి రోజు లభించిన లభించిన ఆధారాల ప్రకారం రెండో రోజు బుధవారం క్షేత్రస్థాయి స్థాయిలో పరిశీలనకు డి ఎస్పీ నేతృత్వంలో ఒక బృందం వెళ్ళగా, మరో బృందం కార్యాలయంలోనే రికార్డులు పరిశీలించింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లలో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో మంగళవారం ఏసీబీ ఆకస్మిక తనిఖీలు సోదాలు జరగడం తెలిసిందే. సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి కార్యాలయంలో బుధవారం 8 గంటల నుంచి ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సోదాలు పునః ప్రారంభమయ్యాయి. రెండో రోజు బుధవారం సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి కుటుంబానికి సంబంధించి పెళ్లి కార్యక్రమం ఉండడంతో ఒక పూట సెలవు పెట్టి మూర్తి వెళ్లినట్లుగా తెలుస్తోంది. రెండో రోజు తనిఖీలను డిప్యూటీ సిటీ ప్లానర్ సమక్షంలో చేసినట్లుగా ఏసీబీ వర్గాలు తెలిపాయి. తొలి రోజు సోదాల్లో బిల్డింగ్ ప్లాన్లు, బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలకు సంబంధించిన సుమారు 690 రికార్డులను స్వాధీనం చేసు కున్నట్లుగా తెలుస్తోంది. ఈ రికార్డులను పరిశీలించిన మీదట ఆవక తవకలు జరిగాయని గుర్తించడంతో ఏసిబి బృందం క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్ళినట్టుగా తెలుస్తుంది. అయితే ఇవన్నీ గతంలో సిటీ ప్లానర్ గా పనిచేసిన కోటయ్య హయాంలో జరిగినట్లుగా తెలుస్తుంది. రాజమహేంద్రవరం ఏసీబీ డిఎస్పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు సతీషు, వాసు కృష్ణ , భాస్కర్ లు, మరో 20 మంది కానిస్టేబుళ్లు సిటీ ప్లానింగ్ విభాగంలోని అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అవసరమైన రికార్డులను, కంప్యూటర్ హార్డ్వేర్ డిస్క్ లను, సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.
నగరంలో దానవాయి పేట,ప్రకాష్ నగర్, తిలక్ రోడ్డు, జెయన్ రోడ్డు, కోటగుమ్మం, టీ నగర్ ప్రాంతాల్లో నివాస భవనాలకు అనుమతులు తీసుకొని , నిబంధనలకు విరుద్ధంగా సుమారు 1000 పైబడి సెల్లార్లు లేకుండానే వాణిజ్య భవనాలు నిర్మించినట్లుగా ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. 2017లో మాస్టర్ ప్లాన్ కు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరిగాయని విమర్శలు వస్తున్నాయి. దశాబ్దాలుగా కార్పొరేషన్ లో సిటీ ప్లానింగ్ విభాగం లోని అధికారులు, సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆ మేరకు ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్న సంగతి విధితమే. కూటమి ప్రభుత్వం ఇటీవల నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బిల్డింగుల పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) అక్రమ లే అవుట్ లకు సంబంధించి ఎల్ ఆర్ఎస్ అమలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను, సంబంధిత యజమానులను కోరుతూ అమలు గడువు ను ప్రభుత్వం పొడిగించింది, పొడిగించిన గడువు కూడా మంగళవారంతో ముగిసింది. ఈ పథకాలను అడ్డం పెట్టుకొని సిటీ ప్లానింగ్ విభాగంలో కొంతమంది
డిప్యూటేషన్ పై వచ్చిన సిబ్బంది దళారీల అవతారం ఎత్తి బిల్డింగుల అక్రమ నిర్మాణాలకు పాల్పడిన యజమానుల నుంచి కార్యాలయం బయట ముడుపులను వసుళ్ల కు పాల్పడుతున్నారని, ఆ మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ప్లాన్ ప్రకారం కొన్ని అనుమతులు తీసుకొని అనధికారకంగా అదనపు అంతస్తులు నిర్మించుకోవడం, పథకానికి ముందు నిర్మించిన భవనాల నిర్మాణాలను, పథకం గడువు లోపల భవనాలు నిర్మించినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఆ మేరకు లబ్ధి పొందడం , ప్రభుత్వానికి రావాల్సిన ఆస్తి వేల్యూషన్లను ఉద్దేశ పూర్వకంగా తగ్గించడం, పలు రకాలుగా ఆర్థిక అవకతవకులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి . ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో ఏసీబీ అధికారులతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వం అనుమానించినట్లుగానే ఆవక తవకలు బయటపడడం గమనార్హం అనంతరం డిఎస్పి మీడియాతో మాట్లాడుతూ తొలిరోజు పరిశీలించిన రికార్డుల ను పరిశీలించిన ఆధారాలను బట్టి రెండో రోజు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామన్నారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని స్పష్టం చేశారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా





**గంగవరం, పెన్ పవర్,మార్చి 11:**గర్భాశయ క్యాన్సర్‌ను నివారించేందుకు 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని గంగవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ హర్షిణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ మాట్లాడుతూ, 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా వేయించడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ టీకా ధర రూ.3000 నుండి రూ.7000 వరకు ఉంటుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మేరీ, పీహెచ్ఎన్ మణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆశ్రమ పాఠశాల సిబ్బంది మరియు మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ లో చేరడం అంటే జనం నమ్మకానికి చేరువకావడం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చ్ 11:**తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తాడేపల్లిగూడెం మండలం రూరల్ గ్రామం జగన్నాధపురం నుంచి యాదవ కుటుంబ సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు దింటకుర్తి లీలావతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇప్పుడైతే ఎన్నికల లేవు కానీ పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధికి నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి మీరందరూ జనసేన పార్టీలోకి రావడం చాలా సంతోషం అన్నారు. జనసేన పార్టీలోకి చేరడం అంటే రాజకీయాలు చేయడం కాదు ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజలకు అందుబాటులో ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు ఉండాలని జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఏ గ్రామంలోనూ కూటమి పార్టీకి ఎదురుగా ఇంకొక పార్టీ నామినేషన్ వేయకుండా ఉండే లాగా కలిసిమెలిసిగా కూటమి పార్టీని ఏకగ్రీవంగా గ్రామపంచాయతీలన్నీ కూడా ఏకగ్రీవంగా ఎన్నికవ్వాలని అన్నారు. ఆ విధంగా ప్రజల్లో మంచి కార్యక్రమాలు చేయాలని పార్టీలో చేరిన ప్రతి జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదు సంవత్సరాలను ఒక రోడ్డు గాని ఒక ట్రైన్ గాని బాగు చేసిన దాఖలాలు లేవు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీకి మద్దతు పలకాలని అన్నారు. పార్టీలో జాయిన్ అయినా ప్రతి కార్యకర్తకి ప్రతి నాయకులకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షులు కడప ప్రసాద్, నీలపాల దినేష్ యాదవ్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో వైజ్ఞానిక స్పృహను పెంచేందుకే ఉల్కన్ జీ 2కె26

### ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు






**తాడేపల్లిగూడెం.పెన్ పవర్. మార్చి 11:**విద్యార్థుల్లో వైజ్ఞానిక స్పృహను పెంచేందుకు ఉల్కన్ జీ 2కె26 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్)లోని

డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఉల్కన్ జీ 2కె26 పోస్టర్ ను, ఉల్కన్ జీ వెబ్ సైట్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలంటే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. సంస్థ కల్పిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభా పాటవాలను, వినూత్న ఆలోచనలను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఘనంగా కర్టెన్ రైజర్ కార్యక్రమం

ఉల్కన్ జీ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరాం ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఆహుతులను రెండురోజుల పాటు అలరించనున్నాయి. స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర రెడ్డి కో ఆర్డినేటర్ గా వ్యవహరించనున్నారు. ముందుగా విద్యార్థులు నృత్యాలు చేయటంతోపాటు తమ ఆటపాటలతో చూపరులను మైమరిపించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, ఆచార్యులు డాక్టర్ శీనివాసన్, డాక్టర్ వినోత్ కుమార్ రాజా, డాక్టర్ అల్లంశెట్టి శ్రీకాంత్, డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ తలారి రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే టార్గెట్ పూర్తి చేయాలి






- ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేయాలి
- డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర

**గంగవరం, పెన్ పవర్ మార్చి 11 :**గంగవరం మండలంలోని స్వర్ణ గంగవరం గ్రామాన్ని మండల స్వర్ణ అధికారి, డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని

ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరించి సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం స్వర్ణ ఆముదాలబంద గ్రామంలో అమలవుతున్న జల జీవన్ మిషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి తప్పనిసరిగా కుళాయి నీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా నీరు అందించడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేసి పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసా ఉపాధ్యక్షుడు రామకృష్ణ దొరతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో నూరు శాతం ఇంటి పన్నులు వసూళ్లు



Panchayat Wise Demand Collection Balance Report - 11.03.2026.
Mandal : Y. Ramavaram

| | | | Demand | | | | Collection | | | | | | Balance | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| S. No. | Panchayat Code | Panchayat Name | Total Assessments | Arrear(Rs) | Current(Rs) | Total(Rs) | Collection Assessments | Arrear(Rs) | Current(Rs) | Total(Rs) | Collection Percentage(%) | Assessments Percentage(%) | Balance Assessments | Arrear(Rs) | Current(Rs) | Total(Rs) | Balance Percentage(%) |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 1 | 199912 | Boddagandi | 1082 | 0 | 12.81 | 12.81 | 1082 | 0 | 12.81 | 12.81 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 2 | 199913 | Chamagadda | 408 | 0 | 0.85 | 0.85 | 408 | 0 | 0.85 | 0.85 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | 199914 | Chavitidibbalu | 272 | 0 | 0.97 | 0.97 | 272 | 0 | 0.97 | 0.97 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 199915 | Chintalapudi | 359 | 0 | 0.58 | 0.58 | 359 | 0 | 0.58 | 0.58 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 5 | 199916 | Dalipadu | 286 | 0 | 0.78 | 0.78 | 286 | 0 | 0.78 | 0.78 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 6 | 199917 | Daragedda | 343 | 0 | 0.68 | 0.68 | 343 | 0 | 0.68 | 0.68 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 7 | 199918 | Devaramadugula | 243 | 0 | 0.64 | 0.64 | 243 | 0 | 0.64 | 0.64 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 8 | 199919 | Gurthedu | 363 | 0 | 0.73 | 0.73 | 363 | 0 | 0.73 | 0.73 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 9 | 199921 | Kaniwada | 346 | 0 | 0.55 | 0.55 | 346 | 0 | 0.55 | 0.55 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 10 | 199922 | Kota | 276 | 0 | 0.45 | 0.45 | 276 | 0 | 0.45 | 0.45 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 11 | 199920 | K. Yerragonda | 380 | 0 | 0.99 | 0.99 | 380 | 0 | 0.99 | 0.99 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 12 | 199924 | Panasalapalem | 228 | 0 | 0.58 | 0.58 | 228 | 0 | 0.58 | 0.58 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 13 | 199925 | Pathakota | 539 | 0 | 1.09 | 1.09 | 539 | 0 | 1.09 | 1.09 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 14 | 199923 | P. Yerragonda | 221 | 0 | 0.38 | 0.38 | 221 | 0 | 0.38 | 0.38 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 15 | 199927 | Yarlagedda | 213 | 0 | 0.56 | 0.56 | 213 | 0 | 0.56 | 0.56 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 16 | 199928 | Yerramareddipal | 378 | 0 | 0.73 | 0.73 | 378 | 0 | 0.73 | 0.73 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| 17 | 199926 | Y.Ramavaram | 326 | 0 | 1.22 | 1.22 | 326 | 0 | 1.22 | 1.22 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |
| | | Grand Total | 6263 | 0 | 24.59 | 24.59 | 6263 | 0 | 24.59 | 24.59 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 |

**వై రామవరం/ గుర్తేడు , పెన్ పవర్,మార్చి 11** : రెండు మండలాల్లో ఉన్న 17 పంచాయితీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

వై రామవరం, గుర్తేడు మండలాల్లో 17 పంచాయితీలలో ఉన్న 6263 అస్సేస్మెంట్ లకు సంబంధించి 24.59 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. పన్నులు వసూళ్లకు సహకరించిన డిప్యూటీ ఎంపీడీవో రాజు, ఎం ఎల్ సి ఓ రాంబాబు, మండలంలో ఉన్న ప్రతి పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు ఎంపీడీవో బాపన్న దొర అభినందనలు తెలిపారు.

## ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం :బొలిశెట్టి రాజేష్





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 11.** ప్రజలకు చేయగలిగినంత మేలు చేయడమే తమ లక్ష్యమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను,లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తన తండ్రి,శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ నిరంతరం ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలి అనే విషయం గురించి ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. ఆయన లక్ష్యసాధనలో మేమంతా ఆయన వెంట నడుస్తున్నామని తెలిపారు. ఏ పార్టీకి చెందిన వారు వచ్చినా వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తారని అన్నారు. వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతూ వైద్య సహాయం కోసం వచ్చేవారికి అండగా నిలబడాలనే ఎమ్మెల్యే ఆలోచనకు పూర్తి సహకారం అందిస్తున్న కూటమి నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఎవరికి వారు తమ సొంత కాళ్లపై నిలబడి సంపాదించుకోవాలని, సంపాదనలో కొంత ప్రజల కోసం ఇవ్వాలనేది ఎమ్మెల్యే సిద్ధాంతమని,తాము అదే మార్గం అనుసరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సహాయనిధి రూ.16,34,579 లు విలువైన చెక్కులను 42 మందికి అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మొత్తం సీఎం సహాయ నిధి నుంచి 798 మంది లబ్ధిదారులకు రూ 5,24,95,679 లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడపా ప్రసాద్, పసల కొండ, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు, కసిరెడ్డి మధులత, కొనగల హరినాథ్, దేతిన గిరి, చాపల రమేష్, గుండుమోగుల సురేష్, పసుమర్తి రామ లక్ష్మణ్, పసల శ్రీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనే ఇస్లాం సందేశం: ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 11.** మనుషులందరూ సత్ప్రవర్తనతో జీవించాలని ఇస్లాం బోధిస్తుందని ఈ సందేశాన్ని అందరూ అనుసరించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.స్థానిక పాతూరు పెద్ద మసీదులో మంగళవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్య సంరక్షణ, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక ప్రవర్తన వంటి ఉన్నత మానవీయ లక్షణాలు అలవడతాయని అన్నారు.ఏ మతమైనా మానవత్వం తో వ్యవహరించటం ముఖ్యమని అన్నారు.కుల,మతాలకు అతీతంగా ప్రజలకు సేవచేయటమే తన లక్ష్యమని అన్నారు. ఇటీవల తాడేపల్లిగూడెంలో నిర్వహించిన ఇస్లాం ధార్మిక సభ విజయవంతమయ్యేందుకు అన్నివిధాలుగా సహకరించా మని తెలిపారు.ఆ సభ నిర్వహించిన ఎన్ కె మైదానం లోనే క్రైస్తవ మత సభలు కూడా జరుగుతాయని అన్నారు. తాడేపల్లిగూడెం లో మత సామరస్యానికి ఇది ప్రతీకగా ఆయన అభివర్ణించారు. ముస్లింల షాదీ ఖానాకు పురపాలక సంఘం పన్ను మినహాయింపు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు. ప్రతిఒక్కరు తమ పిల్లలను బాగా చదివించాలని అన్నారు.చదువే అభివృద్ధికి మార్గమని అన్నారు.తాడేపల్లిగూడెం లో మదరసా (ఉర్దూ పాఠశాల)ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలను అన్ని మతాలకు చెందిన ప్రజలు ఆందరూ కలిసి నిర్వహిస్తే బాగుంటుందనేది తన అభిలాష అని ఆయన అన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, షేక్ బాజీ, షేక్ నబి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, చేపల రమేష్, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు,దేతిన గిరిధర్, పసుమర్తి రామ లక్ష్మణ్, పసల కొండ, పట్నాల రాంపండు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గుర్తేడులో మొదటి పీజీ ఆర్ఎస్ నిర్వహణ




**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, మార్చ్ 11 :** గుర్తేడు మండలం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా బుధవారం పి జి ఆర్ ఎస్( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

మొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు అందజేయని ఎంపీడీవో తెలిపారు. రహదారుల కోసం నాలుగు, హౌసింగ్ కాలనీల కోసం రెండు, ఇరిగేషన్ కు సంబంధించి రెండు, రెవెన్యూకు రెండు, స్కూల్ టీచర్, ఆశా వర్కర్, పింఛన్ కోసం ఒక్కొక్క దరఖాస్తు వచ్చాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. పి జి ఆర్ఎస్ కార్యక్రమంలో గుర్తేడు సర్పంచ్ జి. దుష్యంతుడు, ఏపీవో, సర్వేయర్, వెలుగు సిసి,ఏ బి ఎఫ్, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

## హెచ్ పి వి వ్యాక్సినేషన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 11;** మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ క్యాన్సర్ ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ హెచ్ పి వి వ్యాక్సినేషన్ను ప్రారంభించిందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుధవారం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, సంక్షేమం కు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ వ్యాక్సినేషన్ ద్వారా మహిళలను ముందస్తుగా ఈ ప్రమాదకర వ్యాధి నుండి రక్షించవచ్చని అన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలలోకి వెళ్లి మహిళలకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం అంకన్న గూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పైదా గోపాలకృష్ణ ఆకస్మిక మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సురేష్, వైద్యాధికారి మణికంఠ, తహసిల్దారు జి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కే వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కూటమి నాయకులు సిరి శ్రీను, కోల మధు, గుడెల్లి లక్ష్మీనారాయణ, సాంబ, బండారు అనిల్, మురళి, వైద్య సిబ్బంది కూరం ప్రసాదు, ఎస్ మంగ తదితరులు పాల్గొన్నారుద

## బాలికలకు కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్ పి వి టీకా



**కూనవరం,పెన్ పవర్,మార్చి 11.**గర్భాశయ ముఖద్వారా (సర్వైకల్) క్యాన్సర్ నుంచి14 సంవత్సరాల బాలికల రక్షణ కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చెలికాని ఉమా ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ను పిల్లలకు వేశారు. ఉమా మాట్లాడుతూ వ్యాధి సోకకుండా ముందస్తుగా బాలికలకు టీకా వేయడం ద్వారా వ్యాధి వ్యాపించకుండా ఉంటుందని ఈ ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఈ వ్యాక్సిన్ ను బుధవారం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హై స్కూల్ పిల్లలకు వ్యాక్సిన్ చేయడం జరిగింది.ఎచ్చు రవి మాట్లాడుతూ 14 ఏళ్ల బాలికలు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసుకుని క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్,హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు,ఎమ్ ల్ హెచ్ పి పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మం. పార్డ్ అధ్యక్షులు వెంకటేష్.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 11.**ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం మండల శాఖ అధ్యక్షులు దొడ్డిగర్ల వెంకటేష్ అన్నారు. గోపాలపురంలో ఇటీవల విద్యుదాఘాతానికి గుర్రె శ్రీనివాసరావు మృతి చెందిన విషయం తెలిసింది. ఆ కుటుంబాన్ని సంస్థ సభ్యులు బుధవారం సాయంత్రం గోపాలపురం పెద్దగూడెంలో పరామర్శించారు. భార్య మౌనిక ముగ్గురు ఆడపిల్లలను ఓదార్చారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. యజమాని మృతితో కుటుంబ పరిస్థితి ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో సంస్థ తరఫున అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధితుని భార్యకు సంస్థ తరుపున పాఠశాల అనంతరం ఏర్పాటు చేసే ట్యూషన్ సెంటర్కు టీచర్ గా ఇంటికి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ముగ్గురు ఆడ పిల్లలకు ఉపకార వేతనాలు అందించమన్నామన్నారు. అలాగే తొందరలో సంస్థ ఆధ్వర్యంలో ఉట్టి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని ఆ శిక్షణ కేంద్రంలో భాగస్వామి చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్రస్తుతం తక్షణ సహాయం కింద 50 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చింతలపూడి భాస్కరరావు, కోశాధికారి ఎం కొండలరావు, ఉపాధ్యక్షులు వింజమూరు సుబ్బారావు, సహాయ కార్యదర్శి రేవుల గద్ద రత్న భాస్కర్, చింతలపూడి శ్రీనివాసరావు, పాముల తిరుపతయ్య, సోమిశెట్టి వెంకట్రావు, గుమ్మడి నాగేంద్రబాబు, జేమ్స్, బేతాళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే






- గంగవరం సెంటర్లో ముమ్మరంగా వాహన తనిఖీలు
- అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి

**గంగవరం, పెన్ పవర్ మార్చి 11:**వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి నరసింహమూర్తి హెచ్చరించారు.గంగవరం సెంటర్లో బుధవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహం మూర్తి,గంగవరం ఎస్ఐ వెంకయ్య సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ రైడింగ్) ప్రమాదకరమని పోలీసులు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంకన్ డ్రైవ్) వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహనదారులకు వివరించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సీఐ నరసింహం మూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు పలువురు వాహనదారులను ఆపి వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించడంతో పాటు హెల్మెట్ ధరించని వారికి సూచనలు ఇస్తూ అపరాధ రుసుములు విధించారు . ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రంపఎర్రంపాలెం జడ్పీ హై స్కూల్ కు ఫర్నిచర్,, పరీక్ష కిట్లు బహుకరణ.






**గోకవరం పెన్ పవర్ మార్చి 11:--** గోకవరం మండలం లోని రంపయర్రంపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే పార్టీ హెచ్ఎం కలుం అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులు పాఠశాలకు రూ.12000/-వేల విలువచేసే బీరువాను సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ఎస్ ఎం సి చైర్మన్ గంటా శ్రీను, స్కూల్ మెట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు,చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు అయిన పలివెల దేవిమనీషా, ఎలమంచిలి సాయిదుర్గ, పెనుగొండ స్మైలి లు రూ.8000/- లతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాయటానికి పరీక్ష కిట్లు విద్యార్థులకు జేసారు.ఈ సందర్భంగా పాఠశాల స్టాప్ సెక్రటరీ పెదిరెడ్ల రాజు మాట్లాడుతూ ఎస్ ఎస్ సి పరీక్షలులో మంచి ఉత్తీర్ణత సాధించి మంచి విలువ లతో ముందుకు వెళ్లాలని తెలియ జేసారు.ఉపాధ్యాయులు కె లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, కిరణ్ బాబు, భాస్కరరావు,సుబ్బారావు, రాంబాబు, ప్రకాశ రావు దొర, బాల సుబ్రహ్మణ్యం, బాలు దొర, ఆదిరెడ్డి, రామకృష్ణ,పెనుగొండ కుమారి కుమ్మరి లక్ష్మీకాంతం, బాలు తదితరులు ఉన్నారు.

## మహిళల అభివృద్ధికి , భద్రతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం



- తెలుగుదేశం నగర మహిళా అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు
- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 11:**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, కోసూరి చండీప్రియ ఆధ్వర్యంలో పార్లమెం టరీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల, మాజీ కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి, తెలుగుదేశం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి నేతృత్వంలో దినోత్సవ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అల్యూమినియం హాలు లో బుధవారం జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో సిటీ ఎమ్మెల్యే రెడ్డి శ్రీనివాసు,(వాసు ) జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్ని కృష్ణ ,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, నగర పార్టీ నాయకులు, మహిళలు, క్యాడర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారని, ఆనాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు, లోకేష్ మహిళల అభ్యున్నతి కోసం ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నగరంలో మహిళల భద్రత కోసం అసాంఘిక శక్తులను, గంజాయి, బ్లేడ్ బ్యాచిలు వేరేస్తున్నామని వారిలో మార్పు రావాలని, లేదంటే చట్టపరంగా మరింత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేస్తున్నామని అన్నారు. నగరంలో రూ .80 లక్షలతో 1300 విద్యుత్ లైట్లు వేయించామన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఆడపిల్లలకే బంగారు భవిష్యత్తు ఉందని బాలికలను, మహిళలను ప్రోత్సహించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ, పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోకేష్ లు మహిళల పక్షపాతిగా వారి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, మహిళలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. గన్నికృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యేలుగా నిలిచేందుకు సంసిద్ధం కావాలన్నారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాకారులకు సత్కారం

ఈ సందర్భంగా బాలికల కోలాటం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నగర విద్యాసంస్థలకు చెందిన పలు క్రీడ అంశాల్లో జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి నగరానికి వన్నె తెచ్చిన బాలిక క్రీడాకారులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తో పాటు ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించి నగదు బహుమతి అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీల్లో నీ సీనియర్ మహిళా నాయకురాళ్ళ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపూడి గోవింద్, కుడుపూడి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన పది ఎగ్జామ్ పేపర్లు

**వై రామవరం,పెన్ పవర్, మార్చి 11:** ఈనెల 16వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన పరీక్ష పేపర్లు వై రామవరం పోలీస్ స్టేషన్ లో బుధవారం డిపాజిట్ చేయడం జరిగిందని ఎస్సై పృథ్వి యాదవ్ తెలిపారు.

ఆరు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

యార్లగడ్డ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల నుండి 37 మంది విద్యార్థినిలు, దాలిపాడు పాఠశాల నుండి 35 మంది, కస్తూర్బా గాంధీ విద్యాలయం నుండి 41 మంది, పనసల పాలెం ఆశ్రమ పాఠశాల నుండి 37 మంది, వై. రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 6 మంది విద్యార్థులు, వెదురు నగరం విశ్వహిందూ పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు యార్లగడ్డ బాలికల ఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఎంఈఓ 2 జోగేశ్వరరావును వివరణ కోరగా సీఎస్ డివోలు ఎవరో తెలియదని, ఏ ఏ పాఠశాల నుండి ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు త్వరలో తెలియజేస్తామని అనడం విశేషం.

# దేవి ఆగ్రో ఏజెన్సీ ద్వారా సిరి సీడ్స్ సూపర్ 66 నకిలీ వరి విత్తనాలు కొని మోసపోయిన రైతులు.







**గాదెలపాలెంలో సుమారు 180 ఎకరాల్లో పంట నష్టం**

**గోకవరం పెన్ పవర్ మార్చి 11:--** కోరుకొండ కేంద్రంగా దేవి ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణం నుండి కొన్న విత్తనాలు నకిలీ అని గాదెలపాలెం రైతులు మోస పోయాము అని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారు. దీనికి సంబంధించి కోరుకొండ వ్యవసాయ సహాయక సంచాలకులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గోకవరం మండలం గాదెలపాలెం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు దాళ్వా పంట సాగు చేసుకోవడానికి ఒక రైతు పేరు మీద ( ట్రాన్స్పోర్ట్ ఖర్చులు సమయము కలిసి వస్తాదనే చిన్న ఆశతో ) దివి 12-11-2025 న బిల్ నెంబర్ 322 గా ఒకసారి,,,, దివి 20-11-2025 న బిల్ నెంబర్ 261 తో మరోమారు సిరి సీడ్స్ సూపర్ 66 నకిలీ వరి విత్తనాలు కొని మోసపోయమని, దల్వా వరి వేశామని పొట్ట దశ నుండి చేను ఈనే దశకు వచ్చే సమయంలో పాలు ఉండాల్సిన పొట్ట ఏమీ లేకుండా వట్టి కంకులే బయటకు రావడంతో సుమారు 180 ఎకరాల పంట ఈ నకిలీ విత్తనాల వల్ల నష్టం జరిగిందని నకిలీ విత్తనాలు కొని మోసపోయినట్లు రైతులు ఆందోళన చెందుతూ కోరుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు వారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు తయారు చేసిన సంస్థ పైన రైతులకు మోసపూరితంగా అమ్మిన ఏజెన్సీ పైన చర్యలు తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని అదే విధంగా మరో రైతు మోసపోకుండా ఇలాంటి ఏజెన్సీ లైసెన్స్ రద్దు చేయాలని పలువురు రైతుల కోరు తున్నారు. విషయం తెలుసుకున్న గోకవరం మండల వ్యవసాయ శాఖ అధికారిణి రాజేశ్వరి సమీప గ్రామంలోని పంట పొలాలలోకి వెళ్లి పంట ను పరిశీలించారు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి రైతులను ఆదుకోవడానికి శాఖాపరంగా చర్యలు చేపడతామని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ అధికారిణి రాజరాజేశ్వరి అన్నారు.

## గర్భాశయ కాన్సర్ నిరోధక వ్యాక్సిన్ ను వేయించిన ఎమ్మెల్యే నెహ్రూ.





**గోకవరం పెన్ పవర్ మార్చి 11:--** 14 సంవత్సరాల లోపు చిన్నారులకు క్యాన్సర్ అనే క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ వేయిస్తుందని ప్రతి ఒక్కరు ఈ వ్యాక్సిన్ ఉపయోగించు కోవాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రు అధ్యక్షతన కొత్తపల్లి పి. హెచ్. సి డాక్టర్ తిరన్ ఆధ్వర్యంలో గోకవరం సిహెచ్సి సూపర్డెంట్ డా. రామలక్ష్మి, డా. నిఖిత, డా. ఝాన్సీ పర్యవేక్షణ లో
హెచ్. పి. వి వ్యాక్సిన్ (గర్భాశ య కాన్సర్ నిరోధక వ్యాక్సిన్ )ను రిబ్బన్ బాలికలకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాక్సిన్ తీసుకొనుటకు వచ్చిన విద్యా ర్థినులు వారి తల్లిదండ్రులకు వాక్సిన్ ప్రభుత్వం ఉచితం గా సరఫరా చేయడం చాలా సంతోష కరమని ఈ సేవలు అందరూ ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాస్, పిట్ట అరుణ్ కుమార్, అల్లాడ అరుణ్ కుమారి, జగ్గంపేట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు మండల నాయకులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయ అభివృద్ధికి రూ.1.35 కోట్లు


భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 11:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం ఆలయం వద్ద రూ.1.35 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.
ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావులతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.
ఈ సందర్భంగా రూ.1.25 కోట్లతో నిర్మించనున్న స్టెయిన్‌లెస్ స్టీల్ క్యూలైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయంలో రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. అలాగే కరూర్ వైశ్యా బ్యాంకు అందించిన దర్శనం, లడ్డూ టిక్కెట్ల జారీకి ఉపయోగించే టిక్కెట్ మిషన్‌ను ప్రారంభించారు.పుష్కర ఘాట్, కోనేరు అభివృద్ధి పనులు, వకుళమాత అన్నదాన భవనం నిర్మాణ పనులు, ఆలయ పరిసరాల్లో జరుగుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులను గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడు శనివారాలు, ఏడు ప్రదక్షిణలు చేస్తే ఏడేడు జన్మల పుణ్యం లభిస్తుందనే నమ్మకంతో లక్షలాది భక్తులు ఆలయానికి వస్తున్నారని తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.
పార్కింగ్ కేంద్రానికి వెళ్లేందుకు రూ.50 లక్షల ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతం నుంచి ఏటిగట్టు వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. వకుళమాత అన్నదాన భవనం పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కోనేరు పనులు, రథం షెడ్డు నిర్మాణ పనులు పూర్తికి చేరుకున్నాయని తెలిపారు. ఆలయానికి వచ్చే వాహనాల కోసం 8 ఎకరాల పార్కింగ్ స్థలంలో శాండ్ ఫిల్లింగ్ పూర్తైందని, త్వరలో గ్రావెల్ ఫిల్లింగ్ చేపడతామని పేర్కొన్నారు.అలాగే రూ.12 కోట్ల వ్యయంతో 'శ్రీనివాసం' పేరుతో 54 గదులు, నాలుగు డార్మెటరీల నిర్మాణానికి త్వరలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మరో డార్మెటరీ నిర్మాణానికి టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు.
టూరిజం శాఖ సహకారంతో 18 టెన్షల్ షెల్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రసాద్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే 'శ్రీనివాసం-2' నిర్మాణానికి టిటిడి సహకారం కోరుతున్నామని తెలిపారు.
లక్ష లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి హెటిరో సంస్థ విరాళం అందించిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అదనంగా రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో వాటర్ ట్యాంకు నిర్మించనున్నట్లు వెల్లడించారు.ఆలయ అభివృద్ధి కోసం రహదారి విస్తరణ, ఇతర నిర్మాణ పనులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు, అధికారులు అందరూ స్వామివారి సేవగా భావించి అభివృద్ధి పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో మార్చి 13న లారస్ ల్యాబ్స్ క్యాంపస్ డ్రైవ్



**కాకినాడ, పెన్ పవర్,మార్చి 11:**హైదరాబాదుకు చెందిన అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ బయోటెక్నాలజీ సంస్థ లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో క్యాంపస్ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలిపారు.కేవలం పురుషులకు మాత్రమే నిర్వహించే ఈ ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 2025 విద్యా సంవత్సరంలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు మరియు 2026 విద్యా సంవత్సరంలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఎం.ఎస్సీ ఆర్గానిక్, అనలైటికల్, ఇంటిగ్రేటెడ్, జనరల్ కెమిస్ట్రీ, అలాగే ఎం.ఫార్మ్, బి.ఫార్మ్, బి.ఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులతో పాటు మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో డిప్లమో చేస్తున్న విద్యార్థులు ఈ క్యాంపస్ డ్రైవ్‌కు హాజరుకావచ్చని పేర్కొన్నారు.ఈ నియామకాలలో క్యూసీ (క్యూసీ), పీడీ (పీడీ), ఏఆర్ డ డీ (ఏఆర్ డడి), క్యూఏ ఫార్ములేషన్స్, మ్యానుఫ్యాక్చరింగ్ ఫార్ములేషన్, మ్యానుఫ్యాక్చరింగ్ ఏపిఐ వంటి విభాగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారి నైపుణ్యాన్ని ఆధారంగా చేసుకుని వార్షిక వేతనం ఇవ్వబడుతుందని చెప్పారు.అందువల్ల ఆసక్తి గల ఎం.ఎస్సీ, బి.ఎస్సీ, ఫార్మసీ మరియు ఇతర అర్హత గల విద్యార్థులు ఈ నెల 13వ తేదీన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జరిగే క్యాంపస్ డ్రైవ్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని డాక్టర్ నాయుడు సూచించారు.మరిన్ని వివరాల కోసం ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాయి కిషోర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.ఫోన్ నెంబర్: 6309126669.

## బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిలిపివేయాలి



**కాకినాడ, పెన్ పవర్, మార్చి 11:**బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి: డా.అడ్డాల సిగరెట్లు, చుట్టలు, బీడీలు వంటి పొగాకు పదార్థాలు వినియోగించడం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపుతుందని, అలాగే బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు.రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానాన్ని ప్రభుత్వం ఇప్పటికే నిషేధించిందని ఆయన తెలిపారు.ధూమపానం చేసే వారితో పాటు వారి సమీపంలో ఉన్న వారు కూడా పొగ పీల్చడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ధూమపానం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు మాత్రమే కాకుండా నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ధూమపానం ఒకేసారి మానేయడం కొందరికి కష్టంగా అనిపించినా, క్రమేపీ తగ్గించుకుంటూ పూర్తిగా మానేయాలని డాక్టర్ అడ్డాల సూచించారు.ధూమపానం మానాలనుకునే వారికి నికోటెక్స్ చ్యూయింగ్ గమ్స్ ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు,చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఊబలంక పిహెచ్సీలో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రత్యేక డ్రైవ్


కిశోర బాలికలు తప్పకుండా వినియోగించుకోవాలి -- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, పెన్ పవర్ మార్చి 11**మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం రావులపాలెం మండలం ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ)లో కిశోర బాలికల కోసం నిర్వహిస్తున్న హెచ్పీవీ (హెచ్ప్ పి వి ) వ్యాక్సినేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పిహెచ్సీ పరిసరాలను ఎమ్మెల్యే పరిశీలించి, అక్కడికి వచ్చిన రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు
చేపట్టిందన్నారు. 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ అందించడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌తో పాటు అనేక రకాల క్యాన్సర్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.
బయట మార్కెట్లో ఈ వ్యాక్సిన్ ధర సుమారు రూ.4 వేల వరకు ఉంటుందని, అయితే ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించడం గొప్ప విషయమని అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని కొనియాడారు.ఊబలంక పిహెచ్సీ పరిధిలో సుమారు 350 మంది కిశోర బాలికలను గుర్తించి వారికి వ్యాక్సిన్ అందిస్తున్నట్లు తెలిపారు. 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకొని హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

- ఐదు నెలల కు రూ 13.98 లక్షల ఆదాయం నమోదు



**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 11:**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ , గోపాల స్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయ శాఖఉన్నతాధికారుల ఆదేశాల తో కార్యనిర్వాహణాధికారి బి. నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం జరిగింది.ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్, మెర్ల నాగేశ్వరరావు సభ్యులు, సేవా సమితి సభ్యులు, స్వామివారి సేవకులు, భక్తుల సమక్షంలో హుండీలను లెక్కించారు. ఐదు నెలలు మూడు రోజుల కాలానికి సంబంధించిన హుండీల ఆదాయాన్ని లెక్కించారు.ప్రధాన హుండీల ద్వారా రూ.9,52,522, అన్నదాన హుండీల ద్వారా రూ.4,45,990 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం కలిపి రూ.13,98,512 ఆదాయం నమోదైనట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కేడర్ లో అసంతృప్తి..

**కాకినాడ, మార్చి 11, పెన్ పవర్:** జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవం అంటే ఆ పార్టీ కేడర్‌కు ఒక పండగ. అణచివేతను ఎదిరించి, ప్రశ్నించే గొంతుకగా పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఈసారి పిఠాపురం వేదికగా జరిగే వేడుకలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తాయని అందరూ భావించారు. కానీ, అనూహ్యంగా పార్టీ అధిష్టానం ఈ వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జనసైనికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గ్రాఫ్ పెరుగుతున్న తరుణంలో, ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభ రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. స్వయంగా అధినేత పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఈ సభ పార్టీ బలోపేతానికి ఒక దిక్సూచిలా మారుతుందని కేడర్ ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ, ప్రస్తుత నిర్ణయం కార్యకర్తల ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే చెప్పాలి.పార్టీ అధికారికంగా చెబుతున్న ప్రధాన కారణం సభ్యత్వ నమోదు. ఇప్పటివరకు దాదాపు 8.70 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియాల్సి ఉన్నా, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ గడువును పొడిగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవాలంటే గణాంకాలు ముఖ్యం కాబట్టి, సభ ఏర్పాట్ల కంటే సభ్యత్వాలపైనే పూర్తి దృష్టి పెట్టాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సభ రద్దు వెనుక ఇతర బలమైన కారణాలున్నాయని సమాచారం. సభ్యత్వ నమోదుతో పాటు మరికొన్ని అంశాలు కూడా ఇందుకు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వేలాదిగా తరలివచ్చే కేడర్‌కు ఎండ దెబ్బ తగలకుండా చూడటం అధినేత బాధ్యతగా భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన కల్తీ పాలు, బాణాసంచా పేలుడు ఘటనలు పార్టీ వర్గాల్లో కొంత ఆవేదనను నింపాయి. ఇలాంటి సమయంలో భారీ వేడుకలు నిర్వహించడం సబబు కాదని పార్టీ భావించి ఉండవచ్చు. పిఠాపురం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం కావడంతో, అక్కడ ఎలాంటి అపశ్రుతులు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా మరోసారి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి.జనసేన పార్టీకి భావోద్వేగాలే బలం. పవన్ కల్యాణ్ పిలుపు కోసం ఎదురుచూసే లక్షలాది మంది యువత, పిఠాపురం వేదికగా ఆయన ఇచ్చే పొలిటికల్ స్పీచ్ కోసం సిద్ధమయ్యారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఇలాంటి భారీ బహిరంగ సభలు కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతాయి. ఇప్పుడు సభ రద్దు కావడంతో, క్షేత్రస్థాయిలో కేడర్ డీలా పడిపోయింది. పార్టీ బలోపేతం ముఖ్యమే కానీ కార్యకర్తల ఆత్మీయ కలయిక కూడా అంతే ముఖ్యమనేది సగటు జనసైనికుడి ఆవేదన.నిర్ణయం కఠినంగా ఉన్నా, పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. సభ రద్దుతో వచ్చిన అసంతృప్తిని పోగొట్టాలంటే, సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించడమే కాకుండా, త్వరలోనే మరో భారీ మేనిఫెస్టో సభ లేదా ప్లీనరీ లాంటి కార్యక్రమాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పార్టీ తోడు లేకుంటే మీరంతా ఎక్కడ.. చంద్రబాబు క్లాస్!

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** టీడీపీ అధినేత చంద్రబాబు. వివాదాస్పదంగా మారిన ఎమ్మెల్యేలకు తనదైన శైలిలో చెక్ చెప్పారు. అందరూ బుద్ధిగా ప్రవర్తించాలని లేకుంటే వేటు తప్పదని స్మూత్ గా హెచ్చరించారు. ప్రజలు కూటమి సర్కార్ పై నమ్మకముంచి గెలిపించారని.. లేదంటే మీరంతా ఎక్కడుండేవారు గుర్తుచేసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, తాను, పవన్ కల్యాణ్.. కలిసికట్టుగా సాగుతుంటే.. మీరు మాత్రం లేనిపోని వివాదాలతో కాలం గడుపుతున్నారని హెచ్చరించారు.చంద్రబాబు అసెంబ్లీ వేదికగానే ఎమ్మెల్యేలకు ఏకమొత్తంగా క్లాస్ ఇచ్చేశారు. ఎవరికివారు తామే బలవంతులం అనుకుంటున్నారని, అలా అయితే 2019లో ఎందుకు పరాజయం పాలయ్యారో ఆలోచించుకోవాలని చురకలు అంటించారు. తాను, పవన్ కళ్యాణ్, మోడీ ముగ్గురు కలిస్తేనే ప్రజలు విశ్వసించి ఓట్లేశారని, ఈ కూటమి సజావుగా సాగేందుకు నాయకులు కూడా కలిసి ఉండాలని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఎవరైనా తమకు సొంత బలం ఉంటుందని అనుకుంటే తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.కూటమిలో ఉన్న పవన్, మోడీ, తాను ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని, క్షేత్రస్థాయిలో నాయకులు కీచులాడుకోవడం వస్తే అది వారికే నష్టమని వ్యాఖ్యానించారు. కలివిడిగా ఉంటేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. అలాకాదని అనుకుంటే అప్పుడు తెలుస్తుందని పరోక్షంగా హెచ్చరించారు. కూటమిగా ఉండాల్సిన అవసరం అందరికీ ఉంటుందని వ్యాఖ్యానించారు.నేతలు తమంత వారు లేరని భావిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వివాదాలు కూడా అదేవిధంగా కొనసాగుతున్నాయి. గతం నుంచి వివాదాలకు దిగుతున్న నేతలు కొందరు అయితే, కొత్తగా మరికొందరు వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. దీంతో పైస్థాయిలో కూటమి నాయకుల మధ్య ఐక్యత ఉన్నప్పటికీ, గ్రౌండ్ లెవెల్లో మాత్రం ఒకింత ఇబ్బందికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

## వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ.. 4 వారాల్లోనే తీర్పు!

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం వెలువరించింది. కేసు దర్యాప్తు ముగిసినట్లు సీబీఐ స్పష్టం చేయడంతో విచారణ వేగవంతం చేయాలని దిగువ కోర్టుకు సూచించింది. నాలుగు వారాల్లో అన్ని పిటిషన్లపై విచారణ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. వివేకా కేసులో దర్యాప్తును మధ్యలోనే నిలిపివేశారని, హత్యతో మరికొందరికి సంబంధం ఉందని వివేకా కుమార్తె వైఎస్ సునీత గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు సూచన మేరకు నాంపల్లి సీబీఐ కోర్టు కేసు దర్యాప్తును తిరిగి ప్రారంభించాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపినా కొత్తగా నిందితులుగా ఎవరినీ గుర్తించలేదని సుప్రీంకోర్టుకు నివేదించింది.సీబీఐ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు వివేకా కేసులో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచిస్తూ వివేకా కుమార్తె వైఎస్ సునీత వేసిన పిటిషన్లను పరిష్కరించింది. నిందితుల బెయిల్ పిటిషన్ల రద్దు చేయాలన్న సునీత వినతిని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అంతేకాకుండా తాము లేవనెత్తిన అభ్యంతరాలపై దర్యాప్తు జరపలేదని సునీత అభ్యంతరంపై ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. వివేకా హత్య కేసుకు సంబంధించి సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లను నాలుగు వారాల్లో పరిష్కరించాలని ట్రయల్ కోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.కాగా, సీబీఐ నిర్ణయంతో ఈ విషయంలో వివేకా కుమార్తె సునీతకు ఎదురుదెబ్బ తగిలినట్లుగా భావిస్తున్నారు. కేసులో ఇప్పటికే గుర్తించిన నిందితులతోపాటు మరికొందరికి సంబంధం ఉందని సునీత అనుమానిస్తున్నారు. తన అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతూ కోర్టుల్లో న్యాయపోరాటం చేస్తున్నారు. దీంతో హత్య కేసు ట్రైల్ కూడా ఆలస్యమవుతోందని అంటున్నారు. దర్యాప్తు పూర్తయిందని, నిందితులు అందరినీ అరెస్టు చేశామని సీబీఐ చెబుతూ వస్తోంది. అదే సమయంలో సునీత అభ్యంతరాలను అనుమానాలను పరిష్కరించేందుకు ట్రయల్ కోర్టు సూచనల మేరకు నిందితుడు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్, మాజీ సీఎం జగన్ బంధువు అర్జున్ రెడ్డిని విచారించింది.ఈ విచారణలో కొత్త విషయాలు ఏవీ వెలుగు చూడలేదని సీబీఐ తాజాగా సుప్రీంకోర్టుకు నివేదించింది. దీంతో సునీత అనుమానాలు అపోహలుగానే మిగిలిపోయాయని అంటున్నారు. హత్యకు సంబంధించి ట్రయల్ కోర్టులో మూడో చార్జిషీటును కూడా సీబీఐ సమర్పించడంతో దర్యాప్తు పూర్తయిందని సుప్రీంకోర్టు నిర్ణయిచిందని అంటున్నారు. ఇకపై ఎలాంటి దర్యాప్తు అవసరం లేదని భావించడమే కాకుండా, విచారణ వేగవంతం చేయాలని ఆదేశించింది. వివేకా హత్య జరిగి ఇప్పటికే ఆరేళు దాటిపోయింది. ఇప్పటికే నిందితుల అరెస్టు జరగడం, చార్జిషీటులు దాఖలు కావడంతో బెయిలు రద్దు పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ పరిస్థితుల్లో నాలుగు వారాల గడువులోగా 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లను పరిష్కరించే పరిస్థితి కనిపిస్తుండటంతో త్వరలో వివేకా కేసుపై విచారణ ముగుస్తుందని అంచనా వేస్తున్నారు.

## ఏపీలో 'ఇంద్రధనస్సు'.. విశేషాలు ఇవే!

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** ఏపీలో ఇంద్ర ధనస్సు.. అంటే ప్రకృతి పరంగా ఆకాశంలో ఏర్పడే ఇంద్ర ధనస్సుకాదు.. ప్రభుత్వ పరంగా పేదలను ఆదుకునేందుకు తీసుకువచ్చిన కీలక పథకం. దీని కి సీఎం చంద్రబాబు వినూత్నంగా ఉండాలన్న ఉద్దేశంతో 'ఇంద్రధనస్సు'గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమం కింద.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు.. ఎంపిక చేసిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తారు.తాజాగా జరుగుతున్న 6వ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు స్వయంగా ఈ పథకాన్ని ప్రకటించారు. గత కొన్నాళ్లుగా దివ్యాంగుల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు.. ఈ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. వాస్తవానికి ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో ఉంది. దివ్యాంగు లైన మహిళలు ఈ సేవలు పొందుతున్నారు. అయితే..పురుషుల సమస్య ప్రభుత్వానికి విన్నవించారు. ఈ క్రమంలో దివ్యాంగులైన వారు ఎవరైనా.. ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించారు.ఈ క్రమంలోనే వినూత్నంగా ఉండే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి.. ఇంద్రధనస్సు అని పేరు నిర్ధారించినట్టు.. సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన బస్సుల్లో దివ్యాంగులు. ఉచితంగా ఎక్కడ నుంచి ఎక్కడికైనా.. తమ ఆధార్ కార్డును చూపించి ప్రయాణించవచ్చని.. తెలిపారు. దీనికి సదరం సర్టిఫికెట్ కూడా ఇస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 1.5 కోట్ల మంది మహిళలు స్త్రీశక్తి పేరిట అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారని తెలిపారు.వీరితోపాటు.. విద్యార్థులు, ఇప్పుడు దివ్యాంగులకు కూడా ఉచిత ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. దివ్యాంగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలోనూ.. వారిని విదేశాలకు పంపించి .. చదివించడంలోనూ టీడీపీ కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. వృత్తులను కూడా ప్రోత్సహిస్తు న్నామని చెప్పారు. ట్రైసైకిళ్లతోపాటు.. ట్రైస్కూటీలను కూడా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. దివ్యాంగులకు అండగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు.

# ఎన్డీయేకు జై కొట్టిన జగన్

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:**
జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి చర్చకు వచ్చింది. ఆ పార్టీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఇండియా కూటమి అంతా ఈ తీర్మానానికి మద్దతు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ సైతం తమ మద్దతు పై ప్రకటన చేసింది. దీనిపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. ప్రభుత్వ సమాధానం తర్వాత ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసానికి మద్దతు ఇస్తుందా? వ్యతిరేకిస్తుందా అనేది హాట్ టాపిక్. ఒక విధంగా ఇది ఆ పార్టీకి సంక్లిష్ట సమస్య. అవిశ్వాసానికి మద్దతు ఇస్తే బిజెపి ఆగ్రహానికి గురికాక తప్పదు. ఒకవేళ వ్యతిరేకిస్తే మాత్రం జాతీయస్థాయిలో ఆ పార్టీకి స్నేహితులు అనేవారు కరువు అవుతారు.వైసీపీ నిర్ణయంపై హాట్ డిస్కషన్.. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 21 మంది కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరంతా ఎన్డీఏ కు మద్దతుగా ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కచ్చితంగా వీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి. పోనీ తెలంగాణలో కెసిఆర్ పార్టీకి ఎంపీలు ఉన్నారా అంటే లేరు. దీంతో ఆ పార్టీకి వచ్చిన ఇబ్బందులు ఏమీ లేవు. 17 మంది ఎంపీలకు గాను చెరి సగం ఎంపీలు కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పంచుకున్నాయి. ఎంఐఎం కు ఒక్క ఎంపీ ఉన్నారు. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఏంటి అనేది హాట్ టాపిక్.గతంలో ఉపరాష్ట్రపతి త పాటు స్పీకర్ ఎన్నికల సమయంలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తాజాగా జగన్మోహన్ రెడ్డి తన పాత కేసుల విషయంలో బెంగళూరు వేదికగా కీలక చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. మద్యం కుంభకోణం, వివేకానంద రెడ్డి హత్య కేసు, జగన్ పై ఉన్న పాట కేసులు తెరపైకి వస్తున్న నేపథ్యంలో.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తారన్న వారే అధికం. పార్టీ ఎంపీలతో ఇప్పటికే సమావేశం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. సూత్రప్రాయంగా ఎన్డీఏకు మద్దతు ఇచ్చేందుకు ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు బిజెపి భాగస్వామిగా ఉన్న కూటమికి వ్యతిరేకంగా ఉంటూనే.. తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉన్న ఎన్డీఏకు జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలపడం మాత్రం జాతీయస్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. ఇది ఆ పార్టీకి ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు



# లిక్కర్ స్కాంలో ఆస్తుల అటాచ్




**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ లో ఈడీ దూకుడు పెంచింది. మాజీ సీఎం జగన్ తరపున పనులు చక్కబెట్టారన్న ఆరోపణలున్న వారిని ఈడీ పిలిచి ప్రశ్నిస్తోంది. ఇప్పటికే వెయ్యి కోట్ల మనీలాండరింగ్ ను గుర్తించినట్లుగా చెప్పి నాలుగు వందల కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసింది. సిట్ దర్యాప్తుపై వైసీపీ తీవ్ర విమర్శలుచేసింది. అసలు మద్యం స్కామే లేదని అంతా సృష్టిస్తున్నారని ఆరోపించింది. కానీ ఈడీ దర్యాప్తుపై మాత్రం నోరు మెదపడం లేదు. ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఆంధ్రప్రదేశ్ మద్యం స్కాంలో జరిగిన సుమారు రూ. 4,000 కోట్ల కుంభకోణం కేసులో ఈడీ తన పట్టును బిగిస్తోంది. ఏకంగా రూ. 441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. ఇందులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి, బూనేటి చాణక్య, వాసుదేవరెడ్డి వంటి వారి స్థిరాస్తులు, బ్యాంక్ నిల్వలు ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు రూ. 1,048 కోట్ల మేర ముడుపులు చేతులు మారినట్లు ఈడీ నిర్ధారించింది. మద్యం తయారీదారుల నుంచి బలవంతంగా నగదు, బంగారం వసూలు చేశారని, ఆ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని దర్యాప్తు సంస్థ గట్టి ఆధారాలు సేకరించింది.గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు చేపట్టినప్పుడు వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా స్పందించాయి. అదంతా రాజకీయ కక్ష సాధింపు అని, టీడీపీ ప్రభుత్వం కావాలనే అబద్ధపు కేసులు సృష్టిస్తోందని ఆరోపించాయి. కానీ, ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగి ఆస్తులను జప్తు చేస్తున్నా, నోటీసులు జారీ చేస్తున్నా వైఎస్సార్సీపీ అగ్రనాయకత్వం నుంచి ఆ స్థాయిలో ఖండనలు రావడం లేదు. సిట్‌ను విమర్శించినట్లుగా ఈడీని విమర్శించలేకపోవడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహం , భయం దాగి ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఈడీని నేరుగా టార్గెట్ చేస్తే అది ఢిల్లీ స్థాయిలో రివర్స్ అవుతుందనే ఆందోళన వైఎస్సార్సీపీలో కనిపిస్తోందని చెబుతున్నారు. అందుకే సిట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విభాగంగా ముద్ర వేసి తిట్టగలిగిన వారు, ఈడీ దగ్గరకు వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారు. ఈడీ తన దర్యాప్తులో మనీ లాండరింగ్ ఆధారాలతో చర్యలు తీసుకోవడం వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ. కేవలం రాజకీయ ఆరోపణలైతే ప్రజల్లో సానుభూతి పొందవచ్చు, కానీ వందల కోట్ల ఆస్తులను జప్తు చేయడం, నగదు లావాదేవీలను సాక్ష్యాలతో సహా చూపడం వంటివి ప్రజల్లో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయి. ఈ స్కామ్‌లో ఇప్పటికే జగన్ కు అత్యంత సన్నిహితులుగా
వ్యవహరించిన వారిని పిలిచి ప్రశ్నించారు ఈడీ అధికారులు. ఐదేళ్ల పాటు వైసీపీ హయాంలో పూర్తి స్థాయిలో చక్రం తిప్పిన మాజీ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, జగన్ వ్యక్తిగత పీఏ కృష్ణమోహన్ రెడ్డి వంటి వారిని పిలిపించి.. గత పదేళ్ల బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లను తీసుకున్నారు. అలాగే జగన్‌కు మరో అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన విజయవాడ జిల్లా జైలులో ఉన్న ఏ1 నిందితుడు రాజ్ కేసిరెడ్డిని కోర్టు అనుమతితో విచారించి కీలక వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగానే ప్రస్తుతం ఇతర అధికారులకు, రాజకీయ అనుచరులకు నోటీసులు వెళు న్నాయి. ఈ అంశంపై విమర్శలు గుప్పించడం కన్నా. ..సైలెంట్ గా ఉండటమే మంచిదని వైసీపీ భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

## కావాలనే గిల్‌ని తప్పించి సూర్యకు కెప్టెన్సీ..

# గంభీర్- అగార్కర్ నిర్ణయం భేష్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్లేయర్స్ మంచి ప్రదర్శన చేస్తే మ్యాచ్ లోనైనా టోర్నమెంట్ లోనైనా ఉంటారు. మరి వారిని నడిపించే సారథిగా కూడా అదే స్థాయిలో ఉండాలి. ఆ ఆటగాళ్లను ఎంపిక చేసే సెలక్టరుకి కాస్త పరిజ్ఞానం ఉండాలి. ఈ మూడు అంశాలు కుదిరితే 'కప్ గెలవడం' విజయవంతం అవుతుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్,- చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ద్వయానికి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలవడంతో టీ20 ప్రపంచ కప్ ని భారత జట్టు కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీకి ముందు అగార్కర్--- గంభీర్ తీసుకున్న కఠిన నిర్ణయాలతోనే ఇది సాధ్యమైందని చెప్పాలి.

రోహిత్ శర్మ టీ20లకి వీడ్కోలు చెప్పడంతో హార్దిక్ కి సారథ్య బాధ్యతలు ఇస్తారని అందరూ భావించారు. కానీ సూర్యకుమార్ ని గంభీర్-- అగార్కర్ కెప్టెన్ గా ఎంపిక చేశారు. ప్రపంచ కప్ ముందు జరిగిన ద్వైపాక్షిక సిరీస్ లలో శుభ్ మన్ గిల్ ని సూర్యకు డిప్యూటీగా మేనేజ్మెంట్ ఎంపిక చేసింది. భవిష్యత్తులో గిల్ కే సారథ్యం అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగింది. గిల్ వరుసగా విఫలం కావడంతో.. సూర్య కివీస్ తో జరిగిన సిరీస్ లో మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించడంతో.. అతడిపై నమ్మకం ఉంచిన అగార్కర్---గంభీర్ కెప్టెన్ గా కొనసాగించారు. దీంతో సూర్య దూకుడుగా ఆడగలడని భావించిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ.. గిల్ పై వేటు వేసింది. తమకు ఆడే విధానమే ముఖ్యం.. ఫామ్ తాత్కాలికమని ఇతర సభ్యులకూ హెచ్చరిక పంపినట్లు అయింది. దాదాపు 2 ఏళ్లు జాతీయ జట్టుకు దూరమైన ఇషాన్ దేశవాళీలో అదరగొట్టడంతో.. జాతీయ జట్టులో అతడికి మళ్లీ ఛాన్స్ కల్పించడం.. ఈ ప్రపంచకప్ లోనూ దూకుడుగా ఆడిన విషయం అందరికి తెలిసిందే. అందుకే, ఈ కప్ గెలిచిన అనంతరం రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మన్, అజిత అగార్కర్ కి ఈ ట్రోఫీని అంకితం చేస్తున్నట్లు గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. చీఫ్ సెలక్టర్ గా అజిత్ అగార్కర్ పదవీ కాలం ఈ ఏడాది జూన్ తో ముగుస్తుంది. ఇప్పటికే అతడి పదవీకాలాన్ని బీసీసీఐ పొడిగించింది. కానీ 2027లో వన్డే ప్రపంచ కప్, వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్, 2028లో ఒలింపిక్స్ పాటు అదే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉండటంతో.. అజిత్ పదవి కాలాన్ని మరికొంతకాలం పొడిగిస్తారనే ప్రచారం జరుగుతుంది. అలాగే గంభీర్ పదవీకాలం కూడా వచ్చే ఏడాది వన్డే వరల్డ్ కప్ వరకు మాత్రమే ఉంది. వీరిద్దరిని మరికొంతకాలం ఉపయోగించుకుంటే మరిన్ని టైటిళ్లను టీమిండియా కైవసం చేసుకుంటుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సూర్య కుమార్ తన లక్ష్యాలేంటో క్లియర్ గా చెప్పేశాడు. ప్లేయర్ గా, కోచ్ గా ఇప్పటికే టీ20 ప్రపంచ కప్ ను గెలిచిన గంభీర్.. వన్డే ప్రపంచ కప్ నూ సాధిస్తే మరో అరుదైన రికార్డును తన ఖాతాలో పడటం ఖాయం. మరే ఇతర ప్రధాన కోచ్ కూడా ఇలాంటి చరిత్రను నమోదు చేయలేదు. ధోనీ నాయకత్వంలో గెలిచిన 2011 వన్డే వరల్డ్ కప్ జట్టులోనూ గంభీర్ సభ్యుడే ఉన్నాడు.

# టీమిండియా నెక్స్ట్ టీ20 కెప్టెన్‌గా సంజు శాంసన్..





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత జట్టు సంబరాల్లో మునిగిపోయింది. ఇప్పటి వరకు మూడు సార్లు టీ20 ప్రపంచ కప్ కైవసం చేసుకున్న తొలి జట్టుగా ఇండియా నిలవగా.. సొంతగడ్డపై ట్రోఫీ నెగ్గిన మొదటి జట్టుగా రికార్డు నెలకొల్పింది. 2024 ప్రపంచకప్ ట్రోఫీ కైవసం చేసుకున్న తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి స్టార్లు రిటైర్మెంట్ ఇవ్వగా,, యువ జట్టు ఎలా ఆడుతుందోనని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ అవన్నీ ఫటాపంచల్ చేస్తూ 2026 విశ్వవిజేతగా అవతరించింది. రోహిత్ శర్మ నుంచి టీ20 పగ్గాలు తీసుకున్న సూర్యకుమార్ యాదవ్ ఇప్పటి వరకు ఒక్క సిరీస్ కూడా ఓడిపోని సారథిగా నిలిచాడు. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ గెలిపించిన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కాగా భారత జట్టు భవిష్యత్ కెప్టెన్ గురించి ఇప్పటి నుంచి సోషల్ మీడియాలో తెగ చర్చలు స్టార్ట్ అయ్యాయి. ప్రస్తుతం సూర్యకి 35 ఏళ్లు కాగా.. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్, వచ్చే వరల్డ్ కప్ (2028) నాటికి అతడికి 37 ఏళ్లు వస్తాయి. కాబట్టి, టీమ్‌లో ఉన్నప్పటికీ.. కెప్టెన్‌గా మాత్రం కొనసాగుతాడా లేదా అనేది డౌటే.

ప్రస్తుతం ఉన్న జట్టులో కెప్టెన్సీ రేసులో చాలామంది ఆటగాళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. మొదటి వరుసలో మాత్రం సంజూ శాంసన్ పేరు ఉంది. వరల్డ్ కప్ లో చివరి మూడు మ్యాచ్ లలో చేసిన?అద్భుత ప్రదర్శన చేసి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం అతడికి ఉంది. జట్టులోని సీనియర్ ప్లేయర్ కావడంతో సూర్యకు సరైన వారసుడిగా సంజూనే అని పలువురు మాజీలు విశ్లేషిస్తున్నారు. కొత్త కెప్టెన్సీపై టీమిండియా మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. టీ20 జట్టు సారథిగా సంజూ శాంసన్ మంచి ఎంపిక అన్నారు. సంజూకు కెప్టెన్ ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయి.. క్లిష్ట సమయాల్లో కూడా ఎలాంటి టెన్షన్ లేకుండా నిర్ణయాలు తీసుకునే సత్తా అతడికి ఉందన్నారు. సూర్యకుమార్ తరువాత కొత్త కెప్టెన్ ఎవరు అని ఇప్పుడే చెప్పడం చాలా కష్టం.. సంజూ మాత్రం ముందు వరుసలో ఉంటాడని పేర్కొన్నాడు. కెప్టెన్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అయి ఉండాలని.. బౌలింగ్‌లో మార్పులు.. సరైన ఆటగాళ్లను తుది జట్టులో ఆడించడం.. ఫామ్‌లో లేని వాళ్లకు సపోర్టు చేయడం ఆటలో భాగమని కెప్టెన్‌గా తెలిసిన వ్యక్తి ఉండాలన్నాడు. శాంసన్ కచ్చితంగా కెప్టెన్సీ రేసులో ఉంటాడని నేను భావిస్తున్నాను అని కైఫ్ పేర్కొన్నారు. సూర్యకుమార్ రిటైర్మెంట్ ప్రకటిస్తే.. ఆ స్థానాన్ని భర్తీ చేయగలడు వ్యక్తి సంజునే.. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్‌ను 2022 ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అతడి వయస్సు కేవలం 31 ఏళ్లు మాత్రమే.. కాబట్టి, టీమిండియా తదుపరి కెప్టెన్ కావొచ్చని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జట్టులో ఉన్న వారిలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చి.. తీసేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ లు చాలా తక్కువగా ఉన్నాయి. మిగిలిన వారందరితో పోల్చితే, సంజూనే ది బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడని ఇతర మాజీ ఆటగాళ్లు వెల్లడిస్తున్నారు.

# చెన్నైలోకి సంజు శాంసన్ ఎంట్రీ.. ధోనీ ఆడటంపై అనుమానాలు.. సీఈవో ఏమన్నారంటే!






**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2026 19వ సీజన్ మార్చి 28వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ కోసం ఇప్పటికే అన్ని ఫ్రాంచైజీలు తమ ప్రాక్టీస్ క్యాంపులను ప్రారంభించాయి. దీంతో గత సీజన్ లో పేలవ ప్రదర్శనతో టోర్నీని ముగించిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి జట్టులో భారీ మార్పులు చేసింది. దీంతో టీమ్ లోకి కొత్తగా సంజు శాంసన్ తో పాటు యువ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అయితే జట్టులోకి సంజు ఎంట్రీ ఇవ్వడంతో.. వయసు కారణంగా ఎంఎస్ ధోనీ అన్ని మ్యాచ్‌లలో ఆడగలరా అన్న సందేహాలు అభిమానుల్లో నెలకొన్నాయి.. ఆయన బెంచ్ కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతుంది. మహేంద్ర సింగ్ ధోనీ ఆడటంపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో దాదాపు అన్ని మ్యాచ్‌లలో ధోనీ ఆడే అవకాశం ఉందని తెలిపారు. ఆయన జట్టులో ఏ పొజిషన్ లో ఆడతారన్నది టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉందన్నారు. జట్టు కోచింగ్ సిబ్బంది నిర్ణయం మేరకు ఆయన బ్యాట్స్‌మన్‌గా ఆడతారా, వికెట్ కీపర్-బ్యాటర్‌గా ఆడతారా లేదా ఇంపాక్ట్ ప్లేయర్‌గా వస్తారా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని వెల్లడించారు.

**చెన్నైలోనే సీఎస్కే హోమ్ మ్యాచ్‌లు:**

ఈ ఏడాది జరగనున్న ఐపీఎల్ షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉందని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ తెలిపారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో షెడ్యూల్ ప్రకటన కొంత ఆలస్యమైంది. మా హోమ్ మ్యాచ్‌లు అన్నీ తమిళనాడులోనే జరుగుతాయి.. షెడ్యూల్‌ను దీజజ× ప్రకటించేందుకు మేము వేచి చూస్తున్నామని చెప్పారు. ఇక టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్ గెలవడం పట్ల కూడా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సీఎస్కే ఆటగాళ్లు సంజు శాంసన్, శివమ్ దూబే టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన చేశారని పేర్కొన్నారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్రాక్టీస్ క్యాంప్ సజావుగా సాగుతుంది. ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు లేవని కాశీ విశ్వనాథన్ వెల్లడించారు.



**స్టైలిష్ కో-ఆర్డ్ ఫోటోషూట్‌లో కావ్య థాపర్ గ్లామర్‌ను ప్రసరిస్తుంది**

# స్టన్నింగ్ డార్క్ లుక్‌లో శ్రుతి హాసన్ గ్లామర్ షో

**జిన్నీ వెడ్స్ సన్నీ 2ని ప్రమోట్ చేస్తున్నప్పుడు మేధా శంకర్ గ్రీన్ లెహంగాలో స్టన్స్ చేసింది**



టాలీవుడ్ బ్యూటీ శ్రుతి హాసన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఒకపక్క తన మధురమైన గొంతుతో మ్యూజిక్ లవర్స్‌ను మైమరపిస్తూనే, మరోపక్క అదిరిపోయే ఫోటోషూట్లతో కుర్రకారు గుండెల్లో సెగలు రేపుతోంది. రీసెంట్‌గా ఆమె షేర్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ డార్క్ అండ్ బోల్డ్ లుక్‌లో శ్రుతి స్టైల్ చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అసలు శ్రుతి కొత్త ప్రాజెక్ట్స్ గురించి, ఆ ఫోటోల స్పెషాలిటీ ఏంటో ఇప్పుడు చూద్దాం.

**'పవళమల్లి'తో మాయ చేస్తున్న శ్రుతి.. మ్యూజిక్ మ్యాజిక్:**

శ్రుతి హాసన్‌కు నటనతో పాటు సంగీతం అంటే ఎంత ప్రాణమో మనకు తెలిసిందే. రీసెంట్‌గా ఆమె మహేష్ వారణాసి మూవీలో 'సంచారి' అనే పాటతో మెప్పించగా, ఇప్పుడు 'పవళ మల్లి' అనే మరో బ్యూటిఫుల్ సాంగ్‌తో మన ముందుకు వచ్చింది. యంగ్ కంపోజర్ సాయి అభ్యంకర్ సంగీత దర్శకత్వంలో రూపొందిన ఈ పాటలో శ్రుతి తన గంభీరమైన గొంతుతో ప్రాణం పోసింది. ఈ పాట వింటుంటే తెలియని హాయి కలుగుతోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కేవలం నటిగానే కాకుండా, ఒక సింగర్‌గా కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌ను క్రియేట్ చేసుకుంటోంది శ్రుతి.



**బ్లాక్ డ్రెస్.. రెడ్ బ్యాక్‌గ్రౌండ్.. అదిరిపోయిన ఫోటోషూట్:**

పాటలతో పాటు శ్రుతి లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. స్టైలిష్ బ్లాక్ క్రాప్ టాప్, లాంగ్ స్కర్ట్‌తో పాటు ఎంబ్రాయిడరీ చేసిన జాకెట్‌ను ధరించి ఆమె ఇచ్చిన పోజులు అదిరిపోయాయి. డార్క్ కలర్ థీమ్‌లో ఉన్న ఈ ఫోటోలకు రెడ్ బ్యాక్‌గ్రౌండ్ తోడవ్వడంతో అవి మరింత అందంగా కనిపిస్తున్నాయి. మినిమల్ యాక్సెసరీస్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో శ్రుతి తన బాడీ లాంగ్వేజ్‌తోనే ఒక పవర్‌ఫుల్ వైబ్‌ను క్రియేట్ చేసింది. ముఖ్యంగా ఆమె కళ్లల్లో ఇంటెన్సిటీ ఫోటోలకు హైలైట్‌గా నిలిచింది.

**లైన్ లో క్రేజీ ప్రాజెక్టులు.. సలార్ 2 కోసం వెయిటింగ్:**

శ్రుతి కెరీర్ ప్రస్తుతం మూడు సినిమాలు, ఆరు పాటలు అన్నట్లుగా సాగుతోంది. తెలుగులో 'ఆకాశంలో ఒక తార', తమిళంలో 'ట్రైన్' వంటి వెరైటీ సినిమాల్లో ఆమె నటిస్తోంది. అయితే అందరి కళ్లు మాత్రం ప్రభాస్ సరసన ఆమె నటించబోతున్న 'సలార్ పార్ట్ 2' మీదనే ఉన్నాయి. ఇక ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇలా అటు సినిమాలతో, ఇటు ఫ్యాషన్ ఇంకా మ్యూజిక్ తో శ్రుతి హాసన్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ తన క్రేజ్‌ను డబుల్ చేసుకుంటోంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965